శ్రీ శంకరాచార్య విరచిత


శ్రీరస్తు

గంగాష్టకమ్ - భావార్థముతో -


శుభమస్తు







అవిఘ్నమస్తు





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

ఏనుగు లక్ష్మణ కవి భర్తృహరి నీతిశతకమునుండి ఒక పద్యం. "వివేకము కోల్పోయి ప్రవర్తిస్తే ఎంతటివారికయిన కష్టములు తప్పవు" అనే నీతిని ప్రభోదించే ఈ పద్యం...

ఆకాశంబుననుండి శుంభుని శిరం బందుండి శీతాద్రి సు
శ్లోకంబైన హిమాద్రినుండి భువి భూలోకంబునందుండి అ
స్తోకాంభోధి, బ్రయోధినుండి పవనాంధోలోకముం చేరి గం
గాకూలంకష పెక్కుభంగులు వివేక భ్రష్టసంపాతముల్"

గంగానది ఆకాశమునండి శివుని తలమీదపడింది. అక్కడనుండి హిమాలయాలు (మంచుకొండలు)మీద పడింది. అక్కడ నుండి నేలమీదకు వచ్చింది. అక్కడనుండి సముద్రముచేరింది. అక్కడనుండి పాతాళలోకము చేరింది. "వివేకముకనుక కోల్పోతే ఇక్కట్లే"



హిందూపురాణాల ప్రకారము కపిల మహర్షి కోపానికి బూడిదయిన తన పూర్వీకులకు స్వర్గలోక ప్రాప్తికొరకు పవిత్ర గంగను తెచ్చి ఆ బూడిదమీద ప్రవహింప జేయుటకు భగీరథుడు గంగను ప్రార్థించి ఆమెను భూమికి తీసుకువచ్చి తన పూర్వీకులకు స్వర్గలోక ప్రాప్తి కలిగిస్తాడు. భగీరథుని కోరిక తీర్చబోయి గంగ పడిన ఇక్కట్లు ఈ పద్యములో ప్రసావించబడింది.

గంగ ఒకేసారి నేను భూమి మీదకు వస్తే నాధాటిని భూమి తట్టుకోలేదని చెబితే భగీరథుడు శివునికోసం తపస్సు చేస్తాడు. ...7

Kiron Type Institute

గంగాష్టకమ్ - భావార్థముతో.

01. భగవతి భవలీలామౌళిమాలే తవాంభః
కణమణుపరిమాణం ప్రాణినో యే స్పృశన్తి।
అమరనగరనారీచామరగ్రాహిణీనాం
విగతకలికలంకాతంకమంకే లుఠన్తి॥

శివుని శిరస్సుపై పుష్పమాలవలే ఉన్న ఓ భగవతీ! నీ నీటి బిందువును ఏ ప్రాణులు స్పృశించుదురో, వారు కలిపాపములు నశించినవారై వింజామరలతో వీచుచున్న దేవతా స్త్రీల ఒడులలో సుఖించెదరు.

- - - - - -

02. బ్రహ్మాండం ఖండయన్తీ హరశిరసి జటావల్లిముల్లాసయంతీ
స్వర్లోకాదాపతంతీ కనకగిరిగుహాగండశైలాత్స్ఖలంతీ।
క్షోణీపృష్ఠే లుఠంతీ దురితచయచమూర్నిర్భరం మత్స్యయంతీ
పాథోధిం పూరయంతీ సురనగరసరిత్పావనీ నఃపునాతు॥

బ్రహ్మాండమును ముక్కలు చేయుచూ, శివుని జటాజూటమును సంతోషపరచుచూ, స్వర్గమునుండి దిగుతూ, మేరుపర్వతపు గండశిలలనుండి జారుచూ, భూమిపై ప్రవహించుచూ, పాపములను సంపూర్ణముగా నాశనం చేయుచూ, సముద్రమును చేరుచున్న దివ్యగంగ మనలను పవిత్రము చేయుగాక.

- - - - - -

03. మజ్జన్మాతంగకుంభచ్యుతమదమదిరామోదమత్తాలిజాలం
స్నానైఃసిద్ధాంగనానాం
కుచయుగవిగలత్కుంకుమాసంగపింగమ్।

సాయంప్రాతర్మునీనాం కుశకుసుమచయైశ్ఛన్నతీరస్థనీరం
పాయాన్నో గాంగమంభః
కరికరమకరాక్రాంతరంహస్తరంగమ్॥

స్నానము చేయు ఏనుగుల కుంభస్థలమందలి మదపువాసనలచే ముసురుచున్న దుమ్మెదలు గలది, సిద్ధాంగనలు స్నానము చేయుటచే వారి స్తనములందున్న కుంకుమ కలియగా ఎర్రనైనది, సాయం, ప్రాతఃకాలములందు స్నానం చేయుచున్న మునులు చేయు పూజలవలన దర్భలు, పువ్వులతో వ్యాపించినది, మొసళ్లవలే ఉన్న ఏనుగుల తొండములచే అడ్డగింపబడు తరంగములు కలది అగు గంగాజలము మనలను రక్షించుగాక.

\- - - - - -

04. ఆదావాదిపితామహస్య నియమవ్యాపారపాత్రే జలం
పశ్చాత్పన్నగశాయినో భగవతః పాదోదకం పావనమ్।
భూయః శంభుజటావిభూషణమణిర్జహ్నోర్మహర్షేరియం
కన్యా కల్మషనాశనీ భగవతీ భాగీరథీ పాతు మామ్॥

మొదటగా బ్రహ్మదేవుని కమండలము నందు ఉన్నది. పిదప నారాయణుని పాదోదకమైనది, పవిత్రమైనది, ఆ తరువాత పరమేశ్వరుని జటాజూటము నలంకరించినది, జహ్నుమహర్షికి కుమార్తెయైనది, పాపములను నశింపచేయునది, భగీరథునిచే తీసుకురాబడినది అగు గంగ నన్ను రక్షించుగాక.

\- - - - - -

05. శైలేంద్రాదవతారణీ నిజజలే మజ్జజ్జనోత్తారిణీ
పారావారవిహారిణీ భవభయశ్రేణీ సముత్సారిణీ।
శేషాహేరణుకారిణీ హరశిరోవల్లీదలాకారిణీ
కాశీప్రాంతవిహారిణీ విజయతే గంగామనోహారిణీ॥

హిమవత్పర్వతము నుండి జాలువారుచున్నది, తన నీటిలో స్నానం చేసిన వారిని ఉద్ధరింపచేయునది, సముద్రము నందు కలియునది, సంసార భయములను తొలగించునది, ఆదిశేషుని శరీరమును అనుకరించుచున్నది, శివుని జటవలే ఉన్నది, కాశీప్రాంతము నందు ప్రవహించుచున్నది అగు గంగ మనోహరమైనది.

- - - - - - -

06. కుతో వీచీ వీచిస్తవ యది గతా లోచనపథం
త్వమాపీతా పీతాంబరపురనివాసం వితరసి।
త్వదుత్సంగే గంగే పతతి యది కాయస్తనుభృతాం
తదా మాతః శాతక్రతవపదలాభో ప్యతిలఘుః॥

నీ తరంగములందు స్నానము చేసిన వారికి నరకము లేదు. నీ జలమును త్రాగిన వానికి వైకుంఠనివాసము కలిగించున్నావు. ప్రాణుల శరీరము నీ నీటిలో పడినచో వారికి ఇంద్రపదవి కూడా అల్పమైనదే.

- - - - - -

07. భగవతి తవ తీరే నీరమాత్రాశనోహం
విగతవిషయతృష్ణః కృష్ణమారాధయామి।
సకలకలుషభంగే స్వర్గసోపానసంగే
తరలతరతరంగే దేవి గంగే ప్రసీద॥

ఓ భగవతీ! నీ తీరము నందుండి, నీరు మాత్రమే త్రాగుచూ సుఖములపై ఆశలు వీడి నేను కృష్ణుని ఆరాధించుచున్నాను. సమస్త పాపములను నాశనం చేయుదానవు, స్వర్గపుమెట్లు ఎక్కించు దానవు, చంచలమైన తరంగములు కలదానవు అగు గంగాదేవీ! ప్రసన్నురాలువగుము.

- - - - - - -

08. మాతర్జాహ్నవి శంభుసంగమిలితే మౌళౌనిధాయాంజలిం
త్వత్తీరే వపుషోవసానసమయే నారాయణాంఘ్రిద్వయమ్। 5

సానందం స్మరతో భవిష్యతి మమ ప్రాణప్రయాణోత్సవే
భూయాద్భక్తిరవిచ్యుతా హరిహరాద్వైతాత్మికా శాశ్వతీ॥

ఓ తల్లీ! గంగా! ఈశ్వరుని ఇల్లాలా! నేను నా మరణ సమయమందు నీ తీరము నందుండి, తలపై చేతులుంచి మొక్కుచూ, నారాయణుని పాదములను స్మరించుచూ ఆనందముగా ప్రాణములు విడువవలెను. నాకు శివకేశవ భేదములేని శాశ్వతమైన భక్తి స్థిరముగా కలుగుగాక.

- - - - - -


09. గంగాష్టకమిదం పుణ్యం యః పఠేత్ప్రయతోనరః।
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకం స గచ్ఛతి॥


పుణ్యమైన ఈ గంగాష్టకమును భక్తితో చదువు మానవుడు సర్వపాపవిముక్తుడై వైకుంఠమును చేరును.


- - - - - -

ఇతి శ్రీ శకంరాచార్య విరచిత గంగాష్టకమ్ సంపూర్ణమ్

- - -








ఆ తపస్సుకు మెచ్చి శివుడు గంగను తన తలమీదకు దూకమని గంగను తన జటాఝూటములో బందిస్తాడు. అక్కడినుండి హిమాలయముల మీదకు వురికింది. హిమాలయములనుండి భూమి మీదకు వచ్చి భగీరథుని కోరిక నెరవేర్చి ప్రవహిస్తూవెళ్లి సముద్రములో కలిసింది. అక్కడినుండి చివరకు నాగుల లోకమయిన పాతాళలోకము చేరింది. (పవనాంధస్సులు అంటే పవనము(గాలి) ఆంధస్సులు (ఆహారముగ కలవారు) అంటే నాగులు).

అంటే ఎంతటివున్నతులైనా వివేకము కోల్పోయి తీసుకునే నిర్ణయము వలన కలుగు కష్టములు. – ఆలోచించకుండా ఆవేశముతో నిర్ణయము తీసుకుంటే గంగవలె ఇక్కట్లు పడాలి. ఇక్కడ కవి ఉద్దేశ్యము మనము దేవతగా కొలిచే గంగామాతే యిన్ని ఇక్కట్లు పాలయితే, సామాన్య మానవులం మనమెంత అని. ఇక్కడ కవి హృదయం గంగావతరణాన్ని కించపరచడం కాదు. ఏదైనా ఒక పని చేసేముందు ముందు వెనుకలు ఆలోచించాలి అని మాత్రమే. – – – – = = = – – – –





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)